'తొలిమెట్టు'ను సమర్థవంతంగా నిర్వహించాలి

● జిల్లా సంఘటిత విద్యా సమన్వయకర్త లింగారెడ్డి

తుర్కపల్లి, డిసెంబర్16 : ప్రభుత్వం పాఠశాలల్లో ప్రవేశపెట్టిన తొలిమెట్టు, ఉన్నతి ప్రత్యేక కార్యక్రమాలను ఉపాధ్యాయులు సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా సంఘటిత విద్యా సమన్వయకర్త పెసరు లింగారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మాదాపురం, మల్కాపురం, వీరారెడ్డిపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆయన సందర్శించి ఆయా పాఠశాలల్లో తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాల అమలుతీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి నెల పాఠశాలల్లో నిర్వహించే సమావేశాలకు తల్లిదండ్రులు విధిగా హాజరుకావాలన్నారు. విద్యార్థుల ప్రగతిని తెలుసుకోవాలన్నారు. విద్యార్థుల ప్రగతిని క్రమం తప్పకుండా మదింపు చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో తొలిమెట్టు మండల నోడల్ అధికారి బి.మాలాబీ, ఉపాధ్యాయులు మక్సూద్‌అలీ, సురేశ్, సుజాత, శ్రీనివాస్, స్వప్న పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ మఠం స్వామీజీ నాగేశ్ మహరాజ్

విద్యార్థులు ఏకాగ్రత పెంపొందించుకోవాలి

● రామకృష్ణ మఠం స్వామీజీ నాగేశ్ మహరాజ్

బొమ్మలరామారం, డిసెంబర్ 16 : విద్యార్థులు చదువులో రాణించాలంటే ఏకాగ్రతను పెంపొందించుకోవాలని పెద్దపర్వతాపూర్‌లోని రామకృష్ణ మఠం స్వామీజీ నాగేశ్ మహరాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మాతృశ్రీ పాఠశాల విద్యార్థులకు 'సమాజంలో విద్యార్థుల పాత్ర-పర్సనాలిటీ డెవలప్‌మెంట్' అనే అంశాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దేశం, ధర్మం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు నిత్య యోగాభ్యాసం సాధన చేయడంతోపాటు పుస్తకాల పఠనంతో మానసిక వికాసం పెంపొందుతుందని అన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ మఠం ప్రచార కమిటీ సభ్యుడు కాటపల్లి చంద్రారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముమ్మడి శ్రీశైలం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దూసరి వీరయ్యకు నివాళి

బొమ్మలరామారం, డిసెంబర్16 : మండలంలోని జలాల్‌పూర్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు ఇటీవల గుండెపోటుతో మరణించాడు. శనివారం ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, జలాల్‌పూర్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో దూసరి వీరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జీహెచ్‌ఎం పెండెం నాగార్జున, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు విజయకుమార్‌రెడ్డి, సుఖేందర్‌రెడ్డి, కొలను చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ మడిగె నర్సింహ, ఈరేకార్ నాగరాజు, గుమ్మడి మహేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

WANTED
★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

SCHOOL BUILDING SALE
★Running School Building for Sale in Armoor, District: Nizamabad, TS. Total Area 1600 Sq.yds., Total Slab Plinth Area 21000 Sft. Call: 7989918123.
NT-313178-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
సర్జగొండ : 9182777626 | సర్జగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
పనియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777059

ఉపాధి హామీ పనులను పకడ్బందీగా చేపట్టాలి

● డీఆర్‌డీఓ నాగిరెడ్డి ● తుర్కపల్లిలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక

తుర్కపల్లి, డిసెంబర్16 : గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో 13వ విడుత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా 1-12-2021 నుంచి 31-3-2023 వరకు వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను గత 10 రోజులుగా తనిఖీ బృందాలు తనిఖీలు చేశారు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో ప్రభుత్వం 832 పనులకు గానూ రూ.5,65,65,312 ఖర్చు చేసింది. అందులో కూలీలకు రూ.4,53,9,294, మెటీరియల్‌కు 1,12,56,18 వెచ్చించింది. తనిఖీ బృందం సభ్యులు ఆయా గ్రామాల్లో నిర్వహించిన తనిఖీ నివేదికలను ప్రజా వేదికలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ నాగిరెడ్డి వివిధ పనులకు సంబంధించి ఏపీఓ, ఈసీ, టీఏల నుంచి మొత్తం రూ.9,863 రికవరీకి ఆదేశించారు. సమావేశంలో ఎంపీపీ భూక్యా సుశీలారవీందర్, క్లస్టర్ ఏపీడీ శ్యామల, అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ ఆదిత్య, అంబుడ్స్‌మన్ వీరమల్లు ఎస్ఆర్‌పీ భద్రూనాయక్, ఎంపీడీఓ ఉమాదేవి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీటీసీలు గిద్దె కరుణాకర్, మోహన్‌బాబు, సర్పంచ్ పడాల వనిత, ఏపీఓ నర్సయ్య, ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, సామాజిక తనిఖీ బీఆర్‌పీ, వీఆర్‌పీ, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ ప్రజావేదికలో పాల్గొన్న డీఆర్‌డీఓ నాగిరెడ్డి

కొలనుపాకలో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏఈఓ శివకుమార్

రైతుబంధు దరఖాస్తుల స్వీకరణ

ఆలేరు రూరల్, డిసెంబర్16 : అర్హులైన రైతులు రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓ శివకుమార్ సూచించారు. శనివారం మండలంలోని కొలనుపాక రైతు వేదికలో రైతుల నుంచి రైతుబంధు కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుబంధు దరఖాస్తు పారంతోపాటు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లను జతపరిచి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఆర్థిక సాయం

ఆత్మకూరు(ఎం), డిసెంబర్16 : మండలంలోని పల్లెర్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మేడి పోశయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్‌రెడ్డి సహకారంతో అందజేసిన రూ.5 వేలను సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి శనివారం మృతుడి కుటుంబానికి అందజేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నిమ్మరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు మేడి శ్రీనివాస్, దండు నవీన్, అర్జున్, నర్సయ్య, కరుణాకర్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని వంగాలలో చిప్పలపల్లి ఎల్లయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సహకారంతో అందజేసిన రూ.5వేల సాయాన్ని మహేంద్ర యువసేన సభ్యులు శనివారం ఎల్లయ్య కుటుంబానికి అందజేశారు. ఎల్లయ్య భౌతికకాయానికి గ్రామ సర్పంచ్ పాల అబ్బులు, బీఆర్ఎస్ నాయకులు నివాళి అర్పించారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జటంగి నాగరాజు, చిప్పలపల్లి నర్సింహ, శేఖర్, పరమేశ్, సోమన్న, సోమనర్సయ్య, సాగర్ పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం : మండల కేంద్రానికి చెందిన చింతకింది నర్సమ్మ, మానుపటి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందగా.. ఎంపీపీ గుత్తా ఉమాదేవి రూ.5వేలు, పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి రూ.5వేలు, కాంగ్రెస్ నాయకుడు ఉప్పల లింగస్వామి రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని శనివారం లక్ష్మమ్మ కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఏపూరి సతీశ్, జక్కిడి చంద్రారెడ్డి, మందుగుల బాలకృష్ణ, కోన్‌రెడ్డి నర్సింహ, ఎడ్ల సత్తయ్య, రాచకొండ గిరి, చంద్రశేఖర్, చిలువేరు ముత్యాలు, నాగరాజు, నవీన్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

● సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

యాదగిరిగుట్టలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి శ్రీరాములు

యాదగిరిగుట్ట, డిసెంబర్16 : ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపర్చిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు కోరారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో పేరబోయిన బంగారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అలాగే యాదగిరిగుట్ట కొండపైకి ఆటోలను అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. స్వామివారి వైకుంఠ ద్వారం ముందుభాగంలో ఏర్పాటు చేసిన బ్రిడ్జిని తొలగించి పట్టణ వ్యాపారస్తులను ఆదుకోవాలన్నారు. 9 ఏండ్లుగా పని చేస్తున్న ఆలయ ఈఓ, ఎండోమెంట్ కమిషనర్, వైటీడీఏ వైస్ చైర్మన్‌ను తొలగించి వారి స్థానంలో ఐఏఎస్ అధికారులను నియమించాలని కోరారు.

సీపీఐ మండల కార్యదర్శిగా మహేందర్..

సీపీఐ యాదగిరిగుట్ట మండల నూతన కార్యదర్శిగా కల్లేపల్లి మహేందర్ ఎన్నికయ్యారు. మహేందర్‌కు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, చెక్క వెంకటేశ్, సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరెటి రాములు, నాయకులు పేరబోయిన పెంటయ్య, ఆరె పుష్ప, భాగ్యమ్మ, మునుకుంట్ల నర్సమ్మ, రాయగిరి బాలకిషన్, ఆకులపాటి రాజు, నగేశ్, మహేశ్, గోపగాని రాజు పాల్గొన్నారు.

మహేందర్

నిత్యం పారిశుధ్య పనులు చేపట్టాలి

ఆత్మకూరు(ఎం)లో పారిశుధ్య పనులు చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

ఆత్మకూరు(ఎం), డిసెంబర్16 : గ్రామ పరిశుభ్రతలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బంది నిత్యం పారిశుధ్య పనులు చేపట్టాలని ఆత్మకూరు(ఎం) సర్పంచ్ జన్నాయికోడె నగేశ్, పంచాయతీ కార్యదర్శి తుమ్మల ఆనంద్‌కుమార్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మురుగు కాల్వలను శుభ్రం చేశారు.